# చల్లూరులో డాగ్ స్క్వాడ్‌తో మాదకద్రవ్యాల తనిఖీలు

## –పాఠశాల పరిసర ప్రాంతాల్లో పాన్ షాపులు, ఇతర దుకాణాల పరిశీలన



వీణవంక, జులై 23(ప్రజాజ్యోతి ) వీణవంక మండల పరిధిలోని చల్లూరు గ్రామంలో గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు పాఠశాల పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. డాగ్ స్క్వాడ్ సహాయంతో పాన్ షాపులు, కిరాణా దుకాణాలు మరియు ఇతర వ్యాపార సంస్థల్లో మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల నిల్వ లేదా విక్రయం జరుగుతోందా అనే అంశంపై విస్తృతంగా తనిఖీలు చేపట్టినట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
శుక్రవారం 24, జులై 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



# విద్యార్థులు లక్ష్యసాధనతో ముందుకు సాగాలి

## – సాన్వి నవోత్సవం ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ టౌన్ జూలై 23 (ప్రజా జ్యోతి ) విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్‌లోని సాన్వి జూనియర్ కాలేజ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం కొత్తపల్లి రోడ్, రేకుర్తిలోని స్వాగత్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన “నవోత్సవం--2026” సాంస్కృతిక వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నేటి విద్యార్థులే రేపటి భారత నిర్మాణ శిల్పులని

# క్షేత్రస్థాయి పర్యవేక్షణతో ప్రభుత్వ సేవల్లో మరింత జవాబుదారీతనం రావాలి



– జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

–అంగన్‌వాడీలు, సంక్షేమ హాస్టళ్లు, పీహెచ్‌సీలలో సేవల నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

పెద్దపల్లి, ధర్మారం, జూలపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

# పోలీసుల విధులకు ఆటంకం. .ముగ్గురిపై కేసు నమోదు



# వివేకానంద విద్యానికేతన్ విద్యార్థులకు ఆల్ ఇండియా ర్యాంకులు:-



కరీంనగర్ టౌన్ జూలై 23 (ప్రజా జ్యోతి ) స్థానిక భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ విద్యాసంస్థల విద్యార్థులు ఎడోస్ ఐఐటి వారు నిర్వహించిన పరీక్షలో కూకట్ల సహస్ర(10 వర్యాంకు), టి. భవిష్య (19వర్యాంకు) లతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి

# కరీంనగర్ కమిషనరేట్ ను సందర్శించిన డీఐజీ

– భగత్‌నగర్ డెకాయిటీ కేసుపై డీఐజీ సమీక్ష

– నిందితులను త్వరగా పట్టుకోవాలని ఆదేశం



కరీంనగర్ క్రైం, జూలై 23, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌ను జోన్-3 డీఐజీ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆయనకు స్వాగతం పలికారు. ఇటీవల కరీంనగర్ భగత్‌నగర్‌లో జరిగిన

# గల్ఫ్ లో మృతి చెందిన దాసు కుటుంబానికి ఆర్థిక చేయూత

## – పది వేల నగదు తో పాటు రైస్ బ్యాగ్ పంపిణీ



**కొనరావుపేట, జూలై.23(ప్రజాజ్యోతి)**కొనరావు పేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన దోబ్బల దాసు, గత నెల రోజుల క్రితం గల్ఫ్ లో మృతి చెందిన దాసు కుటుంబాన్ని అదే సంస్థలో కలిసి పనిచేసిన తన స్నేహితులు మారుపాక గ్రామానికి చెందిన దుద్దేటి పోచయ్య తన మానవత్వాన్ని చాటుకుని బాధిత కుటుంబానికి పదివేల నగదు తో పాటు 25 కిలోల బియ్యం అందజేశారు. దాసు ఆకస్మిక మరణంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయిందని వారి కష్టకాలంలో తన వంతు బాధ్యతగా ఈ సహాయాన్ని అందించినట్టు స్నేహితులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాసుతో కలిసి పనిచేసిన రోజుల జ్ఞాపకాలు ఎప్పటికీ మరువలేమని ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు ఈ ఆర్థిక సహాయం అందించిన గల్ఫ్ స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పల్లిమక్త మాజీ సర్పంచ్ జిన్నా అనిల్, దొబ్బల నరేష్, కాదసు నరసయ్య, లింగయ్య ,గంగయ్య, ఆనందం ,రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ జన్మదిన సందర్భంగా పొలంలో శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకుడు

## – కొమ్మటి అంజలి రాజమల్లు



**ముస్తాబాద్, జూలై 23 ( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్మటి అంజలి రాజమల్లు తన అభిమాన నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని తన వ్యవసాయ పొలంలో "కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు" అని వరి నాట్లతో రాయించి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. అలాగే కేటీఆర్ భవిష్యత్తులో తెలంగాణ ముఖ్యమంత్రి కావాలని, దేశంలో అత్యున్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం తన అభిమాన నాయకులు కేసీఆర్, కేటీఆర్ పేర్లను తన వ్యవసాయ పొలంలో రాసి వరి సాగును ప్రారంభించడం తన ఆనవాయితీ అని తెలిపారు. వ్యవసాయం ద్వారా తన నాయకులపై ఉన్న అభిమానాన్ని వ్యక్తం చేస్తూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తుంటానన్నారు.



# ముస్తాబాద్‌లో ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు



**ముస్తాబాద్, జూలై 23 ( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను ముందస్తుగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యువజన మండల అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గ శాసనసభ్యుడిగా ప్రజలకు సేవలందిస్తున్న కేటీఆర్ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని అన్నారు. అనంతరం స్వరాష్ట్రంలో మున్సిపల్ శాఖ, ఐటీ శాఖ మంత్రిగా పనిచేస్తూ రాష్ట్రాభివృద్ధికి విశేష కృషి చేశారని, ముఖ్యంగా ఐటీ రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేలా కృషి చేసి తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. కేటీఆర్‌కు భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగుతూ భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా సేవ చేసే అవకాశం రావాలని ఆకాంక్షించారు. యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ దేశాభివృద్ధికి తన వంతు సేవలు అందించాలని కోరారు. అలాగే కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయడమే పార్టీ శ్రేణుల లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి, యువజన పట్టణ అధ్యక్షుడు మిడిదొడ్డి యాదగిరి, ఎండి. జహంగీర్, శీలం వెంకటేష్, మోతె రవి, పోతారం సతీష్, చందనం ఆంజనేయులు, పడిగే ఆంజనేయులు, భనుక నాగరాజు, కోడె శ్రీనివాస్, వంగూరి దిలీప్, మనీష్, సుంచు నర్సింలు, కొమ్మెటి రాజమల్లు, గంగారి అజయ్, ఇర్రి శ్రీవాస్తవ్, సిరిసిల్ల పవన్, స్వామి, కరెడ్ల మల్లారెడ్డి, కట్ట దేవరాజు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల విధులకు ఆటంకం..ముగ్గురిపై కేసు నమోదు



**కరీంనగర్ క్రైం, జూలై 23, (ప్రజాజ్యోతి):** విధుల్లో ఉన్న పోలీసులకు అడ్డుతగిలి విధి నిర్వహణకు ఆటంకం కలిగించిన ముగ్గురు వ్యక్తులను కరీంనగర్ రూరల్ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి బైండోవర్ చేశారు. రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి కథనం ప్రకారం.. ఈ నెల 19వ తేదీ రాత్రి బొమ్మకల్ గ్రామంలో గస్తీ నిర్వహిస్తున్న ఏఎస్ఐ జయశంకర్,ఆయన సిబ్బంది బహిరంగంగా మద్యం సేవిస్తూ అల్లరి చేస్తున్న కొందరిని గుర్తించారు. వారిపై చర్యలు తీసుకునేందుకు ఫోటోలు తీస్తుండగా వారు పోలీసులకు అడ్డుతగిలి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనపై బొమ్మకల్‌కు చెందిన కాల్వా సాయి ప్రణయ్,మేకల రాజుకుమార్,మేకల రఘులపై కేసు నమోదు చేసిన పోలీసులు అనంతరం వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. తప్పును అంగీకరించడంతో నోటీసులు జారీ చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. విధుల్లో ఉన్న పోలీసులకు ఆటంకం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

# వివేకానంద విద్యానికేతన్ విద్యార్థులకు ఆల్ ఇండియా ర్యాంకులు:–



**కరీంనగర్ టౌన్ జూలై 23 (ప్రజాజ్యోతి)** స్థానిక భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ విద్యాసంస్థల విద్యార్థులు ఎడోస్ ఐఐటి వారు నిర్వహించిన పరీక్షలో కూకట్ల సహస్ర(10 వర్యాంకు), టి. భవిష్య (19వర్యాంకు) లతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ కొము రయ్య మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాల నుంచి జిల్లాలో ప్రప్రథమంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధనను ఏడోస్ ఐఐటి కరికులంతో అందిస్తున్నామన్నారు. విద్యార్థులు మ్యాథ్స్, ఫిజిక్స్ , కెమిస్ట్రీ బయాలజీ సబ్జెక్టులలో చక్కని సామర్థ్యంతో ముందుకు వెళుతున్నారని, భవిష్యత్తులో ప్రతిష్టఐఐటీలో మెడికల్ లో సీట్లు సాధించేందుకు మా కరికులం బలమైన పునాదిని అందిస్తుందని,అలాగే ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్ సన్మానించి, శుభాభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ,వైస్ ప్రిన్సిపాల్,ఏ వో ,ఐఐటి అధ్యాపక బృందం పాల్గొన్నారు

## లక్ష్మీపూర్ లో ఎల్‌నినో ప్రభావ నివారణ చర్యలపై అవగాహన సమావేశం



గంభీరావుపేట జూలై 23 (ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లక్ష్మీపూర్ గ్రామంలో గురువారం ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే చర్యలు, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలు, పంటల వైవిధ్యీకరణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, మండల తహసీల్దార్ మారుతిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ), వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు), లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు నీటి వినియోగంలో పొదుపు పాటించాలని సూచించారు. బోర్‌వెల్‌లలో భూగర్భ జలాలను పెంపొందించేందుకు బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలు ఏర్పాటు చేయడం వల్ల నీటి లభ్యత మెరుగుపడుతుందని వివరించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని శాస్త్రీయ సాగు పద్ధతులు, మట్టి తేమ సంరక్షణ చర్యలు, నీటి సమర్థ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ప్రభుత్వ శాఖల సూచనలను పాటిస్తూ, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సాగు నిర్వహిస్తే ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని అధికారులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొని పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## నీట్ అవకతవకలకు నిరసనగా ఈ నెల 24న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపు

### - ఎన్ఎస్‌యూఐ సిరిసిల్ల వర్కింగ్ అధ్యక్షుడు మీడిదొడ్డి భానుకుమార్



ముస్తాబాద్, జూలై 23(ప్రజా జ్యోతి): దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన నీట్ పరీక్షల పేపర్ లీకేజీలు, అవకతవకలను నిరసిస్తూ ఈ నెల 24న తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాల ఐక్య వేదిక పిలుపునిచ్చినట్లు ఎన్ఎస్‌యూఐ సిరిసిల్ల వర్కింగ్ అధ్యక్షుడు మీడిదొడ్డి భానుకుమార్ తెలిపారు. పరీక్షల నిర్వహణలో వరుస వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ ఘటన దేశ విద్యా వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీసిందని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 24న జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, మేధావులు సంపూర్ణ మద్దతు తెలిపి విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల ఐక్య వేదిక విజ్ఞప్తి చేసింది.

# రాహుల్ గాంధీ అరెస్ట్ కు నిరసనగా ధర్నా




వేములవాడ, జులై, 23: ప్రజాజ్యోతి. వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో ఈరోజు వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి చౌరస్తా వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ, విద్యార్థులపై జరిగిన పోలీసుల దారుణ లాఠీచార్జ్‌ను ఖండిస్తూ, వారికి అండగా నిలవడానికి కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం వద్ద శాంతియుత నిరసన చేపట్టడం ప్రజాస్వామ్యబద్ధమైన హక్కు అని అన్నారు. అయితే ప్రజల తరఫున గొంతెత్తిన రాహుల్ గాంధీని పోలీసులు అడ్డుకోవడం, అరెస్టు చేయడం కేంద్ర ప్రభుత్వ నియంతృత్వానికి పరాకాష్ట అని మండిపడ్డారు. తమ హక్కుల కోసం ప్రశ్నించిన విద్యార్థులను కిరాతకంగా లాఠీలతో కొట్టడం, వారిని ఈడ్చుకుంటూ అరెస్టు చేయడం, ఆ దారుణాన్ని ప్రశ్నిస్తూ విద్యార్థులకు అండగా నిలిచిన రాహుల్ గాంధీని కూడా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని గొంతుకోయడమే. ప్రజల గొంతును అణచివేసి, నిరసనలపై ఉక్కుపాదం మోపడం బీజేపీ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించే హక్కును కూడా కాలరాయడం అత్యంత దుర్మార్గమైన చర్య. నీట్ పేపర్ లీక్ వంటి ఘటనలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించకుండా, ప్రశ్నించిన విద్యార్థులపై, వారికి మద్దతుగా నిలిచిన ప్రతిపక్ష నాయకులపై పోలీసులను ప్రయోగించడం సిగ్గుచేటు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, విద్యార్థులపై జరిగిన దాడికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం పోరాడే కాంగ్రెస్ పార్టీని, యూత్ కాంగ్రెస్‌ను ఎన్ని అరెస్టులు చేసినా, ఎన్ని అణచివేతలకు పాల్పడినా ఉద్యమాలను ఆపలేరని, విద్యార్థులు, నిరుద్యోగులు, యువత హక్కుల కోసం పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ ఎన్నారం సాగర్, రూరల్ మండల అధ్యక్షుడు రోమాల ప్రవీణ్, కొనరావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్, అర్బన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, సందెల శశికుమార్, బదుగు వంశీ, నవీన్, అక్కి సునీల్, బదుగు శశి, ప్రదీప్, మ్యాదరి సన్నీ, విశ్వాస్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజు, తదితర యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీఆర్ 50వ ముందస్తు జన్మదిన వేడుకలు..

### -రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో

### -ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ



పెద్దపల్లి ప్రతినిధి జులై 23 ప్రజా జ్యోతి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ముందస్తు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ మాట్లాడుతూ, కేటీఆర్ ప్రజాసేవ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సమాజ సేవే కేటీఆర్ జన్మదిన వేడుకల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఢిల్లీలో నీట్ విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యను నిరసిస్తూ.. శుక్రవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నారు. అందు కోసమే కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించమన్నారు. ఈ పోరాటానికి మద్దతుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మోబిన్, మాజీ కౌన్సిలర్లు బిక్షపతి, స్వామి, ఉపసర్పంచ్ మేకల కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి, పడాల సతీష్ గౌడ్, బింగి రాజు, మేడుదుల రాజ్ కుమార్, ఉప్పు శివ కుమార్, బోయిని మనోజ్, పెంచాల శ్రీకాంత్, కంచి నాగరాజ్, దాసరి సతీష్, ఇరుగురాల స్వామి దాస్, సాయి, వెంకటేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ ధర్నా



కొనరావుపేట, జూలై.23(ప్రజాజ్యోతి)ఎఐసీసీ, పీసీసీ, మరియు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్,ఆదేశాల మేరకు కొనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానుక సత్యం, ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లిమానుక సత్యం మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. అలాగే నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో విద్యార్థులకు, దేశ ప్రజలకు న్యాయం జరగాలంటే రాహుల్ గాంధీ, ప్రధానమంత్రి కావాల్సిన అవసరం ఉందని, ఆయన నాయకత్వంలో దేశానికి మెరుగైన భవిష్యత్తు లభిస్తుందని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, మస్కూరి కాశీరాం , సింగం శ్రీహరి , అప్పల నాగభూషణం , పసుల పోచయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల పెల్లి ప్రభాకర్ ,మరియు డైరెక్టర్లు, భాషెట్టి నాగరాజు, వెంగలి వెంకన్న, అజీమ్ పాషా, నాయిని ప్రభాకర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టే రుక్మిణి , సీనియర్ నాయకులు రాస రవి ,సదానందం,కర్రోల్ల భాస్కర్, మండలంలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రిటిష్పాలకులసింహస్వప్నం, తెల్లదొరలవెన్నులో వణుకుపుట్టించిన. చంద్రశేఖర్ఆజాద్

## – వికుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు



**వేములవాడ,జులై,23:ప్రజాజ్యోతి.** భారత స్వాతంత్ర్య ఉద్యమంలో దేశమాత విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి అమరుడైన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ 120వ జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వికుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " చంద్రశేఖర్ ఆజాద్ పేరు చెప్తే బ్రిటిష్ పాకలకుల గుండెల్లో గుబులు పుట్టేదని, తెల్లదొరల వెన్నులో వణుకు పుట్టేదని, బ్రిటిషర్ల దాస్య శృంఖలాల నుంచి భరతమాతకు విముక్తి కలిగించడం కోసం ప్రాణ త్యాగం చేసిన విప్లవ వీరుడు ఆజాద్ అని, భగత్ సింగ్, రాజ్ గురు వంటి విప్లవకారులకు ఆజాద్ ప్రధాన మార్గదర్శి, సహచరుడు అని, బ్రిటిష్ వారికి చిక్కకుండా, ఆజాద్ (స్వతంత్రుడు) గానే జీవించి, చివరి వరకు పోరాడి అమరుడైన గొప్ప దేశభక్తుడు ఆజాద్ అని, చంద్రశేఖర్ ఆజాద్ అసలు పేరు 'చంద్రశేఖర్ సీతారాం తివారీ' అని, ఆజాద్ 1906 జూలై 23న మధ్యప్రదేశ్ లోని ఝబువా జిల్లాకు చెందిన 'భాబ్రా' (ప్రస్తుత అలీ రాజ్ పూర్ జిల్లా) గ్రామంలో జన్మించారని, మహాత్మా గాంధీ పిలుపునిచ్చిన సహాయ నిరాకరణోద్యమంలో (1921) పాల్గొన్న ఆజాద్ 15వ ఏళ్ల వయసులో బ్రిటిష్ పోలీసులకు పట్టుబడ్డారని, కోర్టులో మెజిస్ట్రేట్ ఆయన పేరు, తండ్రి పేరు, నివాసం గురించి ప్రశ్నించినప్పుడు, తన పేరు "ఆజాద్" (స్వేచ్ఛ/స్వతంత్రం) అని, తండ్రి పేరు "స్వతంత్ర" అని, తన నివాసం "జైలు" అని ధైర్యంగా సమాధానమిచ్చారని, అప్పటినుండి ఆయన పేరు చంద్రశేఖర్ ఆజాద్ గా స్థిరపడిందని, ఆ తర్వాత ఆయన "ఎప్పటికీ సజీవంగా పోలీసులకు చిక్కనని" ప్రతిజ్ఞ చేశారని, రామ్ ప్రసాద్ బిస్మిల్ స్థాపించిన 'హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్' లో చేరి దానిని బలోపేతం చేశారని, 1925 లో జరిగిన కాకోరి కుట్ర కేసులో ఆజాద్ కీలక పాత్ర పోషించారని, భగత్ సింగ్,సుఖ్ దేవ్ లతో కలిసి 'హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ ఆన్ అసోసియేషన్' ను ఏర్పాటు చేశారని, లాలా లజపతిరాయ్ మరణానికి ప్రతీకారంగా లాహోర్ లో బ్రిటిష్ అధికారి సాండర్స్ ను హతమార్చడంలో ముఖ్య సూత్రధారిగా వ్యవహరించారని, 1931 ఫిబ్రవరి 27న అలహాబాద్ లోని ఆల్ఫ్రెడ్ పార్క్ (ప్రస్తుత చంద్రశేఖర్ ఆజాద్ పార్క్) లో ఆయన తన సహచరుడితో కలిసి ఉండగా పోలీసులకు సమాచారం అందిందని, పోలీసులు ఆయనను చుట్టుముట్టారని, సుమారు గంటన్నరకు పైగా ఒంటరిగా వారిని ఎదుర్కొని వీరోచితంగా పోరాడారని, తుది క్షణంలో బ్రిటీష్ పోలీసులకు చిక్కకూడదనే ఉద్దేశంతో తన వద్ద మిగిలిన చివరి బుల్లెట్ తో తనను తాను కాల్చుకొని ప్రాణాలర్పించారని, చంద్రశేఖర్ ఆజాద్ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగం, చూపిన ధైర్యం భారత యువతకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం " అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధనతో ముందుకు సాగాలి

## – సాన్వి నవోత్సవం ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్ టౌన్ జూలై 23 (ప్రజా జ్యోతి ) విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్‌లోని సాన్వి జూనియర్ కాలేజ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం కొత్తపల్లి రోడ్, రేకుర్తిలోని స్వాగత్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన "నవోత్సవం--2026" సాంస్కృతిక వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నేటి విద్యార్థులే రేపటి భారత నిర్మాణ శిల్పులని అన్నారు. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, సేవా దృక్పథం పెంపొందించుకోవాలని సూచించారు. సాన్వి జూనియర్ కాలేజ్ ఉ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులను పోటీ ప్రపంచానికి అనుగుణంగా తీర్చిదిద్దుతూ విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాల్లో ప్రోత్సహించడం అభినందనీయమని కొనియాడారు. ట్రెడిషనల్ యోగా గురువు మెహర్ కుశల్ మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. కళాశాల చైర్మన్ అరంశెట్టి మునీందర్ మాట్లాడుతూ, విద్యార్థులను కేవలం పరీక్షల్లో ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దడమే కాకుండా దేశానికి సేవ చేసే బాధ్యతగల పౌరులుగా తయారు చేయడమే సాన్వి జూనియర్ కాలేజ్ ఉ డిఫెన్స్ అకాడమీ లక్ష్యమని అన్నారు. నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, దేశభక్తిని పెంపొందించేలా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. "కం టూ లెర్న్ గో టూ సర్వ్ అమలు చేస్తూ విద్యార్థులను పోటీ ప్రపంచానికి సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు నవోత్సవం వంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో శేఖర్, గుంటుపల్లి స్వామి, వంశీధర్ రెడ్డి అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎల్ నినో ప్రభావంపై అవగాహన కార్యక్రమం



కొనరావుపేట, జూలై.23(ప్రజాజ్యోతి) కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్, అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఇప్పటివరకు 41 శాతం లోటు వర్ష పాతం నమోదయిందని దీని వల్ల భూగర్భ జలాలు తగ్గు ముఖం పట్టాయని బోర్లలో నీటిమట్టాలు తగ్గుతున్నాయని అలాగే చెరువులు పూర్తిస్థాయిలో నిండే పరిస్థితి కనిపించడం లేదని చివరి దశలో వర్షాలు వచ్చినా కూడా చెరువులు పూర్తిగా నిండే అవకాశం తక్కువగా ఉందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ బాలమల్లు, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీదేవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అయితరాజు పల్లి లో 100% ఎస్ ఐ ఆర్ పూర్తి



సుల్తానాబాద్, జూలై 23 ( ప్రజా జ్యోతి): మండలంలోని ఐతరాజు పల్లి గ్రామంలో 100% ఎస్ ఐ ఆర్ పూర్తి అయినట్లు సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ తెలిపారు. గురువారం గ్రామ పంచాయతీలో బీ ఎల్ ఓ లు శ్రీలత, మాధవి లను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం ఇచ్చిన సమయం కంటే ముందే పూర్తి చేయడంతో తమ గ్రామంలో పూర్తిగా ఓటర్ల జాబితా పూర్తయిందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, సెకరెటరీ భాస్కర్ రెడ్డి, జిపిఓ సృజన కారబోర్ భాస్కర్ రెడ్డి, రమణాచారి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆషాడ పాడ్యమి వారాహి నవ రాత్రుల ఆఖరి రోజు దీపాయజ్ఞం



వేములవాడ,జులై,23:ప్రజాజ్యోతి. వేములవాడపట్టణం లోగాయత్రి,మాతగుడిలో, భాస్కర్,పంతులు,ఆధ్వర్యంలో"ఆషాడవాసపాడ్యమినుండినవమివరకు"వరాహినవరాత్రుల,దీపాయజ్ఞంభక్తులుహాజరైదీపాలువెలిగించిఅమ్మవారికిపూజలుచేసిభక్తిప్రపత్తులతోపాటలుపాడుతూభజనలుచేశారు.

# చల్లూరులో డాగ్ స్క్వాడ్‌తో మాదకద్రవ్యాల తనిఖీలు

-పాఠశాల పరిసర ప్రాంతాల్లో పాన్ షాపులు, ఇతర దుకాణాల పరిశీలన



**వీణవంక, జులై 23(ప్రజాజ్యోతి)** వీణవంక మండల పరిధిలోని చల్లూరు గ్రామంలో గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు పాఠశాల పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. డాగ్ స్క్వాడ్ సహాయంతో పాన్ షాపులు, కిరాణా దుకాణాలు మరియు ఇతర వ్యాపార సంస్థల్లో మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల నిల్వ లేదా విక్రయం జరుగుతోందా అనే అంశంపై విస్తృతంగా తనిఖీలు చేపట్టినట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, విద్యార్థులను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. పాఠశాలల సమీపంలోని దుకాణాల యజమానులు గుట్కా, పొగాకు ఉత్పత్తులు, మాదకద్రవ్యాలు లేదా ఇతర నిషేధిత వస్తువులను విక్రయించరాదని హెచ్చరించారు. ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు లేదా మాదకద్రవ్యాల విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఇటువంటి తనిఖీలు జిల్లాలో నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: వొడితల ప్రణవ్



**వీణవంక, జూలై 23 ( ప్రజాజ్యోతి )** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం జమ్మికుంట--గద్దపాక మార్గంలో నడిచే ఆర్టీసీ బస్సు సర్వీసును వీణవంక మండలంలోని బొంతుపల్లి గ్రామంలో రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మంగళహారతులతో ప్రణవ్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహిళలతో కలిసి టికెట్ తీసుకుని బస్సులో ప్రయాణించారు.

మహిళలతో కలిసి బస్సు ప్రయాణం

బస్సులో ప్రయాణిస్తున్న మహిళలను ఉద్దేశించి మహాలక్ష్మీతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ప్రణవ్ ఆరా తీశారు. పథకాల ప్రయోజనాలు అందుతున్నాయని, తాము సంతోషంగా ఉన్నామని మహిళలు తెలిపారు.

**రైతులకు ఉపయోగపడే కల్వర్టు ప్రారంభం**

బస్సు సర్వీసు ప్రారంభానికి ముందు బొంతుపల్లి గ్రామంలో రూ. 8 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించిన కల్వర్టును ప్రణవ్ ప్రారంభించారు. ఈ కల్వర్టు ద్వారా సుమారు 60 ఎకరాలకు పైగా వ్యవసాయ భూములకు రాకపోకలు సులభతరమవుతాయని తెలిపారు. ఈ పనిని హుజురాబాద్ ఇంచార్జి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే నిధులు మంజూరు చేయించి నిర్మాణం చేపట్టినందుకు గ్రామస్థులు, రైతులు ప్రణవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

**గ్రామాలకు మెరుగైన కనెక్టివిటీ**

ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను బలోపేతం చేసి ప్రతి గ్రామానికి మెరుగైన కనెక్టివిటీ కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని, ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గ్రామాల ప్రజలు కొత్తగా ప్రారంభించిన బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలు**

జమ్మికుంట--గద్దపాక బస్సు సర్వీసు మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు ప్రణవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వీణవంక మండల శాఖ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయి పర్యవేక్షణతో ప్రభుత్వ సేవల్లో మరింత జవాబుదారీతనం రావాలి

## : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

## ...అంగన్‌వాడీలు, సంక్షేమ హాస్టళ్లు, పీహెచ్‌సీలలో సేవల నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

## ...పెద్దపల్లి, ధర్మారం, జూలపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, జూలై-23 ప్రజా జ్యోతి;** ప్రభుత్వ శాఖల పనితీరు క్షేత్రస్థాయిలో మెరుగుపడి ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. గురువారం పెద్దపల్లి, ధర్మారం, జూలపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ పెద్దపల్లి పట్టణంలోని ప్రగతి నగర్ ఎంపీపీఎస్ పాఠశాల, ప్రభుత్వ సమీకృత సంక్షేమ బాలికల హాస్టల్ సముదాయం, పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి ఎం.పీ.పీ.ఎస్, జడ్పీ.హెచ్.ఎస్, అంగన్‌వాడీ కేంద్రం, రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రాగినేడు జడ్పీ.హెచ్.ఎస్, బొంపల్లి జడ్పీ.హెచ్.ఎస్ ప్రాథమిక పాఠశాల, ధర్మారం మండలంలోని పైడి చింతలపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే, జూలపల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, వంటి ప్రాథమిక నైపుణ్యాలు పూర్తిస్థాయిలో సాధించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి అదనపు బోధన అందించాలని, విద్యా ప్రమాణాల పెంపే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సమీకృత సంక్షేమ బాలికల హాస్టల్ సముదాయాన్ని పరిశీలించిన కలెక్టర్ విద్యార్థినులకు అందుతున్న ఆహారం, వసతి, పరిశుభ్రత, భద్రత, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. హాస్టళ్లలో ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు నాణ్యతతో అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. బ్రాహ్మణపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల ఎదుగుదల, పోషకాహార పంపిణీని పరిశీలించిన కలెక్టర్ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, గుడ్లు, పాలు తదితర ఆహారాన్ని సకాలంలో అందించాలని సూచించారు. ప్రతి చిన్నారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా ఆసుపత్రి పనితీరును మెరుగుపరచాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేసి సాధ్యమైనంత ఎక్కువ వైద్య సేవలను స్థానికంగానే అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామంలోని జడ్పీ.హెచ్.ఎస్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు వివరాలు ,ఉపాధ్యాయుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరియు విద్యార్థులకు ఉదయం పాఠశాల లో అందిస్తున్న (రాగి జావా) నాణ్యత పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ధర్మారం మండలంలోని పైడి చింతలపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వేను పరిశీలించిన కలెక్టర్ రీ సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామసభల ద్వారా రైతులకు రీ సర్వే ప్రయోజనాలను వివరించి ప్రజల పూర్తి సహకారంతో ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. జూలపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఇతర పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు జాప్యం లేకుండా పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించడం ప్రతి అధికారికి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు, మండల అధికారులు,కి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ల



# ట్రినిటీ జూనియర్ కళాశాల లో ఫ్రెషర్స్ డే హంగామా



కరీంనగర్ టౌన్ జులై 23(ప్రజాజ్యోతి ) ట్రినిటి జూనియర్ కళాశాలలో ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఫ్రెషర్స్ డే స్వాగతం వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి 2026-2027 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ లో నూతనంగా అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు మరియు కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో అమ్మాయిలకు మరియు అబ్బాయిలకు వేరు వేరు గార్డెన్లో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫౌండర్ చైర్మన్ పెద్దపల్లి జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు శ్రీ దాసరి మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఫ్రెషర్స్ డే వేడుకలు ప్రారంభించారు. ఇట్టి వేడుకలకు అతిథి గా విశిష్ట జగిత్యాల జిల్లా డిప్యూటీ కలెక్టర్ ట్రినిటీ పూర్వ విద్యార్థిని కుమారి కన్నం హరిణి మరో ఇద్దరు గ్రూప్స్ సాధించిన విద్యార్థులు బింగి కీర్తన మరియు సందవేణి ప్రియాంక ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరు కావడం జరిగింది వేడుకలను ఉద్దేశించి కళాశాల ఫౌండర్ చైర్మన్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన ఉన్నతమైన విద్యను అందించడానికి మారు మూల పప్రాంతమైన పెద్దపల్లిలో 1984 వ సంవత్సరంలో 70 మంది విద్యార్థులతో ఈ ట్రినిటీ ప్రస్థానం ప్రారంభమైంది అని తెలిపారు అంచలంచెలుగా ఎదుగుతూ రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావడం జరిగింది అని తెలిపారు ఎస్ ఎస్ సి తర్వాత ఇంటర్ విద్య కొరకు నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గుంటూరు నెల్లూరు విజయవాడ హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు విద్యార్థులు వెళ్లేవారు అలా వెళ్ళినప్పుడు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు చాలా ఇబ్బందులు కలిగేవి వాటిని దృష్టిలో పెట్టుకొని కరీంనగర్ లోనే 1998లో 300 మంది విద్యార్థులతో కళాశాలను ఏర్పాటు చేయడం జరిగింది తర్వాత కరీంనగర్లో ఇంటర్మీడియట్ రంగం లో వినూత్న మార్పులు తీసుకువచ్చి కరీంనగర్ జిల్లా పేరు ఆంధ్ర ప్రదేశ్ మొత్తం మారుమోగేలే చేశారు జిల్లా గొప్పతనాన్ని రాష్ట్రస్థాయిలో తీసుకువెళ్లడం జరిగింది ఐపిఈ లో రాష్ట్ర స్థాయి మార్కులు అత్యధిక ఉత్తీర్ణత సాధిస్తూ ఆబ్జెక్టివ్ ఫలితాలు జాతీయ స్థాయి ర్యాంక్స్ మెయిన్స్ అడ్వాన్స్ నీట్ ర్యాంకులను సాధించామన్నారు రాష్ట్రస్థాయి లో కూడా ఉన్నతమైన ర్యాంకులు సాధిస్తూ ఎంపీసీ తీసుకున్న ప్రతి పదిమందిలో ఆరుగురు ఇంజనీర్లను,బైపిసి తీసుకున్న ప్రతి పది మందిలో ముగ్గురు డాక్టర్లు గాను, తీర్చిదిద్దడం జరిగింది. ఎలాంటి ఫౌండేషన్ స్కూల్స్ కాకుండా లాంగ్ టర్మ్ లేకుండా కేవలం కరీంనగర్ పట్టణంలో ఈ ఫలితాలు సాధించడం జరిగిందని తెలియజేశారు నాణ్యమైన ఉన్నతమైన విలువలతో కూడిన సమాజానికి ఉపయోగపడే విధంగా అన్ని హంగులతో విద్యను అందిస్తూ పరిస్థితులకు అనుగుణంగా పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు మా విద్యాసంస్థల లో గత నలభై నాలుగు సంవత్సరాలుగా విద్యాభ్యాసం పొందిన వారు సివిల్ సర్వీస్ లో గ్రూప్స్ లో గౌట్ ఎంప్లాయిస్ గా ను ప్రైవేట్ ఎంప్లాయిస్ గానుమరియు విదేశాలలోకూడా స్థిరపడ్డారని రాబోయే రోజులలో మరింత తల్లిదండ్రులకు చేరువై విద్య సంస్థను ముందుకు తీసుకుపోతామని మమ్మల్ని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ఉమ్మడి కరీంనగర్,ఉమ్మడి అదిలాబాద్ పాఠశాలల యాజమాన్యాలకు అధ్యాపకులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు మీడియా సోదరులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజే శారు ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా డిప్యూటీ కలెక్టర్ కుమారి కన్నం హరిణి మాట్లాడుతూ ఇంటర్ విద్య మరియు పోటీ పరీక్షలకు ట్రినిటీ కాలేజీ ఒక చక్కటి వేదిక గా విద్యార్థులకు ఒక టర్నింగ్ పాయింట్ అని చెబుతూ నేను కూడా ఇదే కళాశాలలో ఇంటర్ చదివి ఎన్ఐటి ర్యాంక్ సాధించి వరంగల్ లో ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసి గ్రూప్స్ పరీక్షలద్వారా సెలెక్ట్ అయి నేడు కలెక్టర్ ఉద్యోగం చేస్తున్నాను అంటే అది ట్రినిటీ కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపకుల గొప్పతనమే అని కొనియాడారుఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని సాంప్రదాయ నృత్యాలతో వివిధ రకాల డాన్సులతో ఆటపాటలతో కేరింతలు కొడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు విద్యార్థులు తల్లిదండ్రులు వివిధ బ్రాంచిలా అధ్యాపకులు పాల్గొనడం జరిగింది



# 55 అడుగుల మెయిన్ రోడ్డు విస్తరణ ఖరారైందన్న ప్రచారం అసత్యం

## -మెయిన్ రోడ్డు భవన యజమానులు, వ్యాపారవేత్తలు



పెద్దపల్లి ప్రతినిధి, జూలై 23 ప్రజా జ్యోతి ; పెద్దపల్లి పట్టణంలో 55 అడుగుల మెయిన్ రోడ్డు విస్తరణ ఖరారైందని ప్రచారంలో ఉన్న వార్తలు పూర్తిగా అసత్యమని, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమేనని మెయిన్ రోడ్డు భవన యజమానులు, వ్యాపారవేత్తలు స్పష్టం చేశారు. వారు గురువారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో, ప్రతిపాదిత 55 అడుగుల రోడ్డు విస్తరణను మెయిన్ రోడ్డు వెంట ఉన్న ఇంటి యజమానులు, వ్యాపార యజమానులు ఎవరూ అంగీకరించలేదని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పట్ల గౌరవంతో, సమస్యకు సామరస్యపూర్వక పరిష్కారం కోసం జరుగుతున్న చర్చల్లో తాము పాల్గొంటున్నామని తెలిపారు. ఈ అంశంపై గౌరవ హైకోర్టు చట్టబద్ధమైన విధి విధానాలు (ఐబవ ూతీశీషవం శీట ఞఖఒ) తప్పనిసరిగా పాటించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని, ఆ ఉత్తర్వుల ప్రతులను మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి (టీపీఓ)లకు కూడా అందజేసినట్లు వెల్లడించారు. అయితే, సంబంధిత అధికారులు హైకోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నట్లు కనిపించడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. న్యాయస్థాన ఆదేశాలను అమలు చేయడం ప్రతి ప్రభుత్వ అధికారికి రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని, వాటిని ఉల్లంఘిస్తే చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి రావచ్చని హెచ్చరించారు. చట్టబద్ధమైన విధానాలను అనుసరించకుండా, అలాగే ఆస్తి యజమానులకు కలిగే నష్టానికి తగిన చట్టబద్ధమైన పరిహారం చెల్లించకుండా ఎవరి వ్యక్తిగత ఆస్తినీ కూల్చివేయడం లేదా ధ్వంసం చేయడం చట్టబద్ధం కాదని భవన యజమానులు, వ్యాపారవేత్తలు స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, చట్టాన్ని గౌరవిస్తూ సమస్యకు న్యాయబద్ధమైన, సామరస్యపూర్వక పరిష్కారం చూపాలని వారు ప్రభుత్వ అధికారులను కోరారు.

# ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కల్పిస్తే కఠిన చర్యలు

## – జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

## – పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామ సర్పంచ్ కి షోకాస్ జారీ



GOVERNMENT OF TELANGANA
INFORMATION AND PUBLIC RELATIONS DEPARTMENT::
HYDERABAD

From,
The Spl. Commissioner,
Information & Public Relations Dept.,
A.C. Guards, Hyderabad.

To,
The Managing Director,
TGSRTC,
Hyderabad.

Letter No. 001218/MR/2026, date: 23.07.2026.

Sir,

Sub:- I&PR Dept., - Media Relations Section - Issue of State and District journalists bus passes - Reg.
Ref:- 1. This office letter no. 001218/MR/2026, dt. 10.06.2026, 01.07.2026.
2. This office letter no. 003491/MR/2024, dt. 30.04.2026 & dt. 29.05.2026.

I am to inform that the accreditation cards for the years 2026-2028 are issued to the working journalists at state and district level. The issuing of further cards is still in process. However the old accreditation cards (2024-2026) validity is further extended upto 03.08.2026.

Hence you are requested to extend the validity period of all the old state and district journalists bus passes for (12) days i.e., from 23.07.2026 upto 03.08.2026 without insisting for validity period on the accreditation cards.

Yours Faithfully
Sd/- Dr. G. Mukunda Reddy
Spl. Commissioner

Copy to
The Chairman, Media Academy of Telangana State.
The Regional Joint Director, Multi Zone-I & Multi Zone-II.
All the DPRO's in the State for information and necessary action.

//f.b.o//

Addl. Director (PAC)

పెద్దపల్లి ప్రతినిధి జూలై – 23 ప్రజా జ్యోతి; ప్రభుత్వ అధికారులు తమ విధులను నిర్వహించే సమయంలో ఆటంకాలు కల్పించడం, అసభ్యకరంగా ప్రవర్తించడం, బెదిరింపులకు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామ సర్పంచ్ కు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి మండలంలోని రంగాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ గంట రమేష్ ప్రభుత్వ అధికారిని విధుల నిర్వహణలో అడ్డుకోవడం, అసభ్యకర, అనుచిత పదజాలంతో దూషించడం, బెదిరింపులకు పాల్పడినట్లు సహాయ కార్యనిర్వాహణ ఇంజనీర్, ఎం.బి. ఇంట్రా, పెద్దపల్లి అందజేసిన ఫిర్యాదు మేరకు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018లోని సెక్షన్ 37(1), 37(1))ప్రకారం షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదును ప్రాథమికంగా పరిశీలించగా, అందులో పేర్కొన్న ఆరోపణలు సంబంధిత చట్టంలోని నిబంధనల పరిధిలోకి వస్తున్నట్లు గుర్తించిన నేపథ్యంలో, సంబంధిత సర్పంచ్కు కారణం చెప్పాలని కోరుతూ షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. షోకాజ్ నోటీసు అందిన తేదీ నుంచి ఏడు రోజులలోపు లిఖితపూర్వక సంజాయిషీని సమర్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా సంజాయిషీ సమర్పించనట్లయితే, అందుబాటులో ఉన్న రికార్డులు, సాక్ష్యాధారాల ఆధారంగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 ప్రకారం తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రభుత్వ అధికారులు చట్టబద్ధమైన విధులను నిర్వర్తిస్తారని, వారి విధుల నిర్వహణకు ఆటంకం కల్పించడం, బెదిరించడం లేదా అనుచితంగా ప్రవర్తించడం చట్టరీత్యా తీవ్రమైన విషయమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర గౌరవం, సమన్వయంతో ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోరారు

# బోర్వెల్ రీఛార్జి ఫిట్ పనులను ప్రారంభించిన డిఆర్డిఓ లక్ష్మీనారాయణ.....



ఎల్లారెడ్డిపేట జూలై 20 ( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల లోని దేవుని గుట్ట తండా గ్రామంలో బోర్వెల్ రీఛార్జ్ ఫిట్ పనులను జిల్లా అధికారి డిఆర్డిఓ లక్ష్మీనారాయణ సర్పంచ్ సుజాత ఎంపీడీవో సత్తయ్య పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బోర్వెల్ రీఛార్జి చేసుకోవడం వలన వృధాగా వెళుతున్న నీటిని బోర్లోకి మళ్లించవలసిన దీని ద్వారా భూగర్భ జలాలు పెరిగే నీటి శాతం పెంచడానికి తోడ్పడుతుందని గ్రామంలో ప్రతి ఒక్కరైతు ఇట్టి వర్క్ ను వీజీ రాంజీ పథకంలో చేసుకోవడం అనుకూలంగా ఉందని ప్రతి రైతు బోర్వెల్ రీఛార్జు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ



సుల్తానాబాద్, జూలై 23:(ప్రజా జ్యోతి) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం ముందస్తు సేవా కార్యక్రమం నిర్వహించారు. టీఎస్టీఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారుఈ సందర్భంగా డా. రాకేష్ కుమార్ మాట్లాడుతూ, కేటీఆర్ జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా ప్రజా సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో నీట్ విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీని నిరసిస్తూ కేటీఆర్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేపట్టనున్నారని చెప్పారు. విద్యార్థుల సమస్యలపై కాంగ్రెస్ నాయకులు స్పందించినా, తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై సమర్థంగా వ్యవహరించడం లేదని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నీట్ పరీక్షల నిర్వహణలో విఫలమైందని, రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ పరీక్షల నిర్వహణలో వైఫల్యం చెందిందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, మాజీ ఎంపీటీసీ శూర శ్యామ్, తిప్పారు దయాకర్, పసిర్ల సంపత్, గందె మల్లికార్జున్, రాకేష్, బండి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ సర్వేతో. బిజెపి పార్టీ బలపేతానికి.

### బిఎల్ఎ టూ లు పాటుపడాలి.

**– బిజెపి మండల అధ్యక్షుడు చిలు వేరి సంపత్ కుమార్.**



కాల్వ శ్రీరాంపూర్ జూలై 23 (ప్రజా జ్యోతి) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్ సర్వే వల్ల బిఎల్ఎ టులు పార్టీ బలోపేతానికి పాటుపడాలని బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్ అన్నారు .కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గురువారం రోజున సర్ సర్వే బి ఎల్ ఎ టు ల పాత్ర గురించి మండలముఖ్య నాయకులతో. గురువారం రోజున సమావేశాన్ని నిర్వహించారు. పలు సూచనలు. ఇచ్చారుఈ కార్యక్రమంలో. మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీధర్. ఉపాధ్యక్షుడు దాసరి కృష్ణ .మండల కార్యదర్శి కొత్తగట్టు నాగరాజు. బీజేవైఎం మండల అధ్యక్షుడు పూరెల్ల దిలీప్. బిజెపి పార్టీ నాయకులు ఎనగందుల సంతోష్. భూసారపు అజయ్. నరేష్. తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ రాజీవ్ రహదారి పైన బీజేపీ నాయకుల ధర్నా



సుల్తానాబాద్, జూలై 23:( ప్రజా జ్యోతి) కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీరును నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం సుల్తానాబాద్ రాజీవ్ రహదారిపై ధర్నా నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతిపక్షాలపై కూడా ఉందన్నారు. ప్రధానమంత్రి నివాసాన్ని ముట్టడించే ప్రయత్నం ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధమని ఆరోపించారు. పార్లమెంట్‌లో చర్చించాల్సిన అంశాలను వీధి పోరాటాలుగా మార్చడం కాంగ్రెస్ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. మన్కీబాత్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మహేందర్ యాదవ్, జిల్లా కోశాధికారి కామణి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, దేశ సమగ్రతకు విఘాతం కలిగించే శక్తులకు కాంగ్రెస్ ప్రోత్సాహం ఇస్తోందని ఆరోపించారు. నీట్ పరీక్ష అంశంపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ, రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఆందోళనలు చేస్తోందని విమర్శించారు. ఎంపీ ప్రధాని నరేంద్ర మోదీపై చేసిన వ్యాఖ్యలను కూడా వారు ఖండించారు. ప్రజాప్రతినిధులు హుందాతనాన్ని పాటించాలని, ఆధారాలు లేని ఆరోపణలు చేయడం తగదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల అధ్యక్షుడు గాదె రంజిత్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కొమ్ము తిరుపతి యాదవ్, లంక శంకర్, ఎల్లేంకి రాజన్న, పసేడ్ల రవీందర్, కొల్లూరి సంతోష్ కుమార్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, బండారి లత, మెండే శంకరయ్య, మల్కా భాగ్యలక్ష్మి, ఎరవెల్లి అనిల్ రావు, ఎర్రం సంతోష్ రెడ్డి, వడ్లకొండ శశివర్ధన్, మేకల రాజయ్య, అమరగొండ గంగయ్య, వీరగోని కిరణ్ గౌడ్, కొత్తూరి సంపత్, గుర్రం రమేష్, చిట్టవేణి సదయ్య, శేఖర్ మాస్టర్, బుర్ర సతీష్, పొన్నం శ్రీనివాస్, కరెంగుల నవీన్, ఐలవేనా శ్రీనివాస్, దాసరి చందు, వలస సాయికిరణ్, నల్లవెల్లి బాలకృష్ణ, ఈర్ల ప్రశాంత్, మనుపటి బాలకృష్ణ, బూరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ 10వ వార్డులో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

**– విప్ ఆది శ్రీనివాస్ చొరవతో**

**లో–వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం**

**పట్టణంలో నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**– నెరవేరిన 10వ వార్డు ప్రజల కల: కౌన్సిలర్ సంగీత–శ్రీకాంత్ హర్షం**


**టీజీఎన్పీడీసీఎల్ విలీనంతో మెరుగైన విద్యుత్ సేవలు**





వేములవాడ,జులై,23:ప్రజాజ్యోతి. వేములవాడ మున్సిపాలిటి 10వ వార్డులో గత కొంతకాలంగా లో వోల్టేజ్ విద్యుత్ సమస్యతో స్థానిక ప్రజలు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై స్థానిక కౌన్సిలర్ సిరిగిరి సంగీత––శ్రీకాంత్ ప్రత్యేక దృష్టి సారించి, సమస్య తీవ్రతను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. వార్డు ప్రజల కష్టాలను గుర్తించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి, టీజీఎన్పీడీసీఎల్ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి వార్డుకు నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించారు. అధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసిన ఈ నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, స్థానిక కౌన్సిలర్ సిరిగిరి సంగీత––శ్రీకాంత్‌తో కలిసి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ... గతంలో సెస్ పరిధిలో ఉన్న విద్యుత్ వ్యవస్థ టీజీఎన్పీడీసీఎల్‌లో విలీనమైన నాటి నుంచి వేములవాడ పట్టణంలో వినియోగదారులకు ఎంతో నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సేవలు అందుతున్నాయని కొనియాడారు. పట్టణంలో ఇళ్లు కలిగి ఉండి విద్యుత్ మీటర్లు లేని నిరుపేద వినియోగదారులకు కూడా ప్రభుత్వం తక్కువ ధరలోనే కొత్త మీటర్లను మంజూరు చేస్తూ సేవలను వేగంగా విస్తరిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్లే పట్టణంలో ఏళ్ల తరబడి ఉన్న అనేక విద్యుత్ సమస్యలు, లో వోల్టేజ్ ఇబ్బందులు ఒక్కటొక్కటిగా శాశ్వతంగా పరిష్కారమవుతున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఎన్పీడీసీఎల్ డీఈ వెంకటరమణ, ఏఈ సిద్ధార్థ, కౌన్సిలర్ తుమ్మ మధు, లైన్ ఇన్స్పెక్టర్ (ఎల్.ఐ) నాగిరెడ్డితో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన నలుగురు వ్యక్తులను సస్పెండ్ చేసిన సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్



DISTRICT CONGRESS COMMITTEE
RAJANNA SIRCILLA

SANGEETHAM SRINIVAS
President

Subject: Anti-Party Activities – Unsatisfactory Reply to the Show Cause Notice – Suspension from the Party – Reg.

The District Congress Committee has thoroughly examined the explanations submitted by the following members in response to the show cause notices issued to them for indulging in activities against party discipline:

1. Mr. Oruganti Narasimhulu
2. Mr. Eluka Raju
3. Mr. Syed Nusrathullah Hussaini
4. Mr. Gangi Swamy

Upon careful consideration, the District Congress Committee has found that the explanations submitted are not satisfactory. It has also been established that their actions were against the interests, discipline, and principles of the Indian National Congress.

Therefore, as per the decision of the District Congress Committee, the above-mentioned members are hereby suspended from the primary membership of the Indian National Congress with immediate effect, pending further disciplinary proceedings.

These orders come into force with immediate effect.

President
Sangeetham Srinivas

H.No 8-1-32, Venkateshwara Temple Street, SIRCILLA-505301, Dist. Rajanna Sircilla.

గంభీరావుపేట జూలై 23 (ప్రజా జ్యోతి). గంభీరావుపేట మండలానికి చెందిన నలుగురు కాంగ్రెస్ పార్టీ సభ్యులను పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ గురువారం పత్రిక ప్రకటనలో తెలియజేశారు. సస్పెండ్ అయిన వారిలో ఎలుక రాజు, నుస్రత్, గంగి స్వామి, ఒరుగంటి నరసింహులు, లు ఉన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించి వీరికి ముందుగా షోకాజ్ నోటీసులు జారీ చేయగా, వారు వివరణ సంతృప్తికరంగా లేనందున క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేసినట్లు జిల్లా అధ్యక్షుడు పేర్కొన్నారు. పార్టీ నిర్ణయాలు, సిద్ధాంతాలు, కార్యక్రమాలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ తీవ్రంగా హెచ్చరించారు. ప్రతి ఒక కార్యకర్త పార్టీ కి కట్టుబడి ఉండాలని సూచించారు.

# రాహుల్ గాంధీ అరెస్టుకు కాంగ్రెస్ నాయకుల నిరసన



కొనరావుపేట, జూలై.23(ప్రజాజ్యోతి)ఎఐసిసి, పిసిసి, మరియు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్,ఆదేశాల మేరకు కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానుక సత్యం, ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మానుక సత్యం, మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. అలాగే నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో విద్యార్థులకు, దేశ ప్రజలకు న్యాయం జరగాలంటే రాహుల్ గాంధీ, ప్రధానమంత్రి కావాల్సిన అవసరం ఉందని, ఆయన నాయకత్వంలో దేశానికి మెరుగైన భవిష్యత్తు లభిస్తుందని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, మస్కూరి కాశీరాం , సింగం శ్రీహరి , అప్పల నాగభూషణం , పసుల పోచయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల పెల్లి ప్రభాకర్ ,మరియు డైరెక్టర్లు, భాషెట్టి నాగరాజు, వెంగలి వెంకన్న, అజీమ్ పాషా, నాయిని ప్రభాకర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టే రుక్మిణి , సీనియర్ నాయకులు రాస రవి ,సదానందం,కర్రోల్ల భాస్కర్, మండలంలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరీంనగర్ కమిషనరేట్ ను సందర్శించిన డీఐజీ

– భగత్‌నగర్ డెకాయిటీ కేసుపై డీఐజీ సమీక్ష

– నిందితులను త్వరగా పట్టుకోవాలని ఆదేశం






కరీంనగర్ క్రైం, జూలై 23, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌ను జోన్–3 డీఐజీ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆయనకు స్వాగతం పలికారు. ఇటీవల కరీంనగర్ భగత్‌నగర్‌లో జరిగిన డెకాయిటీ కేసు దర్యాప్తుపై డీఐజీ సమీక్ష నిర్వహించారు. కేసు పురోగతిపై సీపీని అడిగి వివరాలు తెలుసుకుని,నిందితులను త్వరితగతిన అరెస్టు చేసి బలమైన ఆధారాలతో కోర్టులో ప్రవేశపెట్టి చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తెలంగాణ డీజీపీ నిర్వహించిన సైబర్ నేరాల నియంత్రణ, నివారణపై వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీ గౌష్ ఆలంతో కలిసి పాల్గొన్నారు. సైబర్ నేరాల నియంత్రణకు మరింత సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కమిషనరేట్‌లోని పెండింగ్ కేసులు, ఫైళ్ల పురోగతిని డీఐజీ పరిశీలించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చొరవతో పట్టణంలో నెరవేరుతున్న పేదల కల

– రూ.1,325 కే నిరుపేదలకు నూతన విద్యుత్ మీటర్లు అందించిన చైర్మన్ పుల్కం రాజు

–సురక్షిత విద్యుత్ సరఫరా కోసమే మీటర్ల మంజూరు

– కరెంటు సమస్యలకు శాశ్వత పరిష్కారం: మున్సిపల్ చైర్మన్



**వేములవాడ,జులై,23:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలోని 13, 14, 15 వార్డులలో విద్యుత్ మీటర్లు లేని నిరుపేద కుటుంబాలకు సగం ధరకే నూతన కనెక్షన్లు మంజూరు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎన్పీడీసీఎల్ (ఎన్పీడీసీల్ ) అధికారులతో మాట్లాడి, బిపిఎల్ (బీపీల్ ) పథకం ద్వారా కేవలం 1,325 రూపాయలకే నిరుపేద లబ్ధిదారులకు కొత్త విద్యుత్ మీటర్లను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ... గతంలో నిరుపేదలు మీటర్లు లేక కరెంటు తీగలకు నేరుగా వైర్లు వేసి విద్యుత్తును ఉపయోగించుకునే వారని, దాంతో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన దుస్థితి ఉండేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో నిరుపేదల కల నెరవేరుతోందన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రమాదరహితంగా ప్రతి ఇంట్లో మీటర్ ఉండాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. కిలోమీటర్ కంటే ఎక్కువ దూరం ఉన్న చోట విద్యుత్ కనెక్షన్ అవసరమైతే కేవలం నాలుగు, ఐదు వేల రూపాయలు చెల్లిస్తే కొత్త స్తంభాలు వేసి సరఫరా అందిస్తారని పేర్కొన్నారు. నూతనంగా మీటర్లు పొందిన లబ్ధిదారులు సక్రమంగా విద్యుత్ బిల్లులు చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తుమ్ మధు, టీజీఎన్పీడీసీఎల్ డీఈ వెంకటరమణ, ఏఈ సిద్ధార్థ, టీజీఎన్పీడీసీఎల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# పెళ్లి చేసుకుంటానని వివాహితను మోసం

– నిందితుడి అరెస్ట్

**కరీంనగర్ క్రైం, జూలై 23, (ప్రజాజ్యోతి):** పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఓ వివాహితను ఆరేళ్ల పాటు శారీరకంగా వాడుకుని, అనంతరం హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని కరీంనగర్ రూరల్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ రూరల్ మండలం తీగలగుట్టపల్లికి చెందిన ఓ వివాహితకు చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామానికి చెందిన కుక్కల నవీన్ కుమార్‌తో పరిచయం ఏర్పడింది. తనకు ఇంకా వివాహం కాలేదని, తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించిన నిందితుడు,ఆమెను భర్తకు విడాకులు ఇవ్వాలని ప్రేరేపించాడు. అతని మాటలు నమ్మిన బాధితురాలు భర్తకు దూరమైంది. తర్వాత తీగలగుట్టపల్లిలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని బాధితురాలిని అక్కడే ఉంచిన నిందితుడు, పెళ్లి పేరుతో సుమారు ఆరు సంవత్సరాల పాటు ఆమెను శారీరకంగా వాడుకున్నాడు. అనంతరం వివాహం విషయమై బాధితురాలు నిలదీయడంతో నిందితుడికి ఇప్పటికే వివాహం జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. అయినా తల్లిదండ్రులను ఒప్పించి పెళ్లి చేసుకుంటానని చెప్పి బాధితురాలిని ఆర్నకొండకు తీసుకెళ్లిన నిందితుడు, కుటుంబ సభ్యులతో కలిసి ఆమెపై దాడి చేసి గొంతు నులిమి హత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. ఈ విషయం బయటకు చెబితే చంపేస్తామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి చెర నుంచి తప్పించుకున్న బాధితురాలు కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గాలింపు చర్యల్లో భాగంగా నగునూరు గ్రామంలోని ప్రతిమ ఆసుపత్రి సమీపంలో నిందితుడు కుక్కల నవీన్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు.

# కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

– మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్...

– రామడుగులో నిరసన కార్యక్రమం



**రామడుగు, జూలై 23 (ప్రజా జ్యోతి)** కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవాజి హరీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం రామడుగు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శివాజీ హరీష్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ పై రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ప్రధానమంత్రి నివాసం వద్ద శాంతియుత నిర్వచనం చేపట్టగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని అనాన్నరు. శాంతియుతంగా నిరసన చేపడుతున్న విద్యార్థులపై లాఠీ చార్జి చేయడం చాలా బాధాకరమని అన్నారు. పేపర్ లీకేజీ పై విద్యార్థులకు తగిన న్యాయం జరిగే వరకూ కాంగ్రెస్ పార్టీ పక్షాన విద్యార్థులకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యం, సర్పంచులు అనంతరెడ్డి, మోయిజ్, నాయకులు ఉప్పుల ఆంజనేయ ప్రసాద్, రాజ మల్లయ్య, పంజాల శ్రీనివాస్ గౌడ్, అన్నపురం పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే చింతకుంట



ఎలిగేడు,జులై 23 (ప్రజాజ్యోతి ) గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రతి పల్లె పల్లెకు బస్సు సౌకర్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట్ల విజయ రమణారావు అన్నారు. గురువారం ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గోదావరిఖని డిపో మేనేజర్ కవితతో కలిసి నూతన బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పల్లెకు బస్సులు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి పెద్దపల్లిలో డిపో ఏర్పాటుకు ప్రకటన చేయించాను అన్నారు కార్యక్రమంలో నాయకులు ప్రజాప్రతినిధులు తోపాటు ప్రజలు పాల్గొన్నారు

## ధర్మారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ గజ్జి కృష్ణ

### – వీపీవోలతో నేరాల నియంత్రణ మరింత సమర్థవంతం:



ధర్మారం,జూలై23(ప్రజా జ్యోతి న్యూస్):గ్రామాల్లో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం ధర్మారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన ఆయన, స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి నమోదైన కేసులు,వాటి దర్యాప్తు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తన వంతు సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా మీడియాతో ఏసీపీ గజ్జి కృష్ణ మాట్లాడుతూ, నేరాల నియంత్రణలో సమాచార సేకరణ కీలకమని, గ్రామాల్లో అదే ఉద్దేశంతో విలేజ్ పోలీస్ ఆఫీసర్లను (వీపీవోలు) నియమించినట్లు తెలిపారు. వీపీవోలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. మండలంలోని గ్రామాల్లో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను హాట్‌స్పాట్‌లుగా గుర్తించి, ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. గ్రామాల్లో చిన్నచిన్న భూ వివాదాలు పెద్ద నేరాలుగా మారకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యువత సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఆయన, ఎవరైనా గంజాయి విక్రయించినా లేదా వినియోగించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మారం సీఐ కే. ప్రవీణ్ కుమార్, ఎస్ఐ ఎం. ప్రవీణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల వినకుండా ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తారా?

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పై దాడి అప్రజాస్వామికం.
నీట్ అక్రమాలపై నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం హేయమైన చర్య.
నీట్ పేపర్ లీక్ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్



గంగాధర జూలై 23: (ప్రజా జ్యోతి): కేంద్రంలోని బిజెపి సర్కార్ ప్రజా సమస్య లను వినడం మానేసి, ప్రశ్నించిన వారిపై దాడులు చేయడమే పనిగా పెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్ అన్నారు. ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ మరియు కాంగ్రెస్ శ్రేణుల అక్రమ అరెస్టు, నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా ఏఐసీసీ పిలుపుమేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్ ఆధ్వర్యంలో గంగాధర మండలం మధురానగర్ చౌరస్తా లో గురువారం నల్ల బ్యాడ్జీలతో శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జాతీయ స్థాయిలో నీట్ వంటి పరీక్షల పేపర్ లీకేజీలతో కేంద్ర ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థులు, యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ అక్రమాలపై జంతర్ మంతర్ నుండి ప్రధాన మంత్రి నివాసం వరకు ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు, విద్యార్థులకు మద్దతుగా శాంతియుతంగా ప్రధాని నివాసం వద్ద నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీ, విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీఛార్జ్ చేయడం దారుణమన్నారు. బాధితులకు మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించి, గాయపరిచి అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే ప్రాథమిక హక్కుపై కేంద్రం చేసిన ప్రత్యక్ష దాడి అని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ లో బిజెపి పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా రాదని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే దేశ భవిష్యత్తు,విద్యా వవస్థ బాగుపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల్ రావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చన్న,మాజీ జెడ్పిటిసి గునుకొండ బాబు,మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు చిరుత మంగ,తోట సంధ్య, సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు ముద్దం నగేష్,సర్పంచ్ లు వేముల భాస్కర్,రేండ్ల శ్రీనివాస్, దాసరి శంకరయ్య,బీర్ల ఆనంద్, లింగాల లింగయ్య,బారాజు ప్రభాకర్ రెడ్డి,బాసవేని శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల రాజన్న, ధీకొండ మధు,కోలేపాక మల్లేష్,ఆరే రాజశేఖర్,గుడి ప్రవీణ్ రెడ్డి, కడారి కనకయ్య, గుజ్జుల బాపు రెడ్డి,పడితపల్లి కిషన్,కంకణాల రాజ గోపాల్ రెడ్డి,బూరుగు గంగన్న,రాచమల్ల భాస్కర్,బైరిశెట్టి సంపత్,వేముల అంజి,తాళ్ల సురేసు,తాళ్ల శ్రీనివాస్,కోలేపాక స్వామి,కొలపురి మల్లేశం,ఏగుర్ల మల్లేశం, పెంచాల చందు ,ఉప్పుగండ్ల మోహన్ రెడ్డి,పౌల్,గుండా రాజేశం,గుంటుకు రవి,సాయిని ఐలయ్య,అత్తపురం తిరుపతి, అత్తపురం ప్రశాంత్,మల్యాల తిరుపతి, జారతి సత్తయ్య,శనిగరపు నర్సయ్య,గంగాధర శ్రీకాంత్,దూలం వీరేశం,ఆకుల అంజన్న,ఏమిరెడ్డి నాగేందర్,ప్రేమ్ ,గగన్,సుధాకర్,సింగదాసరి నారాయణ,దోమకొండ మహేష్,దోమకొండ కమలాకర్ ,సాయన్న ,ఆనంతరావు,యువజన కాంగ్రెస్ నాయకులు ఆముదాల రోహిత్ రెడ్డి,వొడ్నాల వంశీ,కడారి కుమారస్వామి,తాళ్ల దిలీప్,కముటం శ్రీనివాస్,చాణక్య కార్యకర్తలు, మహిళలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పారమిత వర్డ్ స్కూల్ లో తొలి ఏకాదశి వేడుకలు



కరీంనగర్ టౌన్, జులై 23(ప్రజాజ్యోతి ) స్థానిక ఆల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్లో విద్యార్థి నాయకత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో నమూనా ఎన్నికల కార్యక్రమాన్ని, భారతీయ సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబించే తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థి నాయకులను ఎన్నుకోవడానికి నిర్వహించిన ఎన్నికల్లో హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా విభాగం, క్రమశిక్షణ విభాగం, అసెంబ్లీ మరియు సాంస్కృతిక విభాగాలకు నాయకులను ఇ-బ్యాలెట్ మరియు పేపర్ బ్యాలెట్ విధానంలో విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకుని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియలో విద్యార్థులే బూత్ అధికారులు, ఎన్నికల అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు వంటి బాధ్యతలను నిర్వహించడం విశేషం. ప్రతి విద్యార్థి ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఉత్సాహంగా ఓటు వేసి ఎన్నికలను విజయవంతం చేశారు. అంతే కాకుండా తొలి ఏకాదశి వేడుకలు పాఠశాలలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి. విద్యార్థులు శ్రీమహావిష్ణువు, శ్రీకృష్ణుడు,లక్ష్మీ, గోదాదేవి, వంటి పురాణ పాత్రలతో పాటు వివిధ సంప్రదాయ భారతీయ వేషధారణలో పల్లకి సేవ లో విద్యార్థులు పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. బాలురు పంచె, కుర్తా, ధోతీ వంటి సంప్రదాయ వస్త్రధారణలో, ఆభరణాలతో హాజరై భారతీయ సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ రెండు కార్యక్రమాలను సమన్వయపరచడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఈ. ప్రసాదరావు గారు మాట్లాడుతూ నమూనా ఎన్నికల కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రజాస్వామ్య అవగాహన, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందుతాయని, తొలి ఏకాదశి వేడుకల ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం, ఆధ్యాత్మిక విలువలు బలపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు విలువలను అలవరచుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, వి.యు.యం. ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, సమన్వయకర్త దీప్తి రాణి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు స్వామి, అలోక్, ఇంట్రా మ్యూరల్ కమిటీ సభ్యుడు కె. శ్రీనివాస్, పి. ఈ. టీలు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజ్‌పై బీజేపీ, కాంగ్రెస్ రాజకీయ నాటకాలు మానాలి, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు

**-విద్యార్థుల కన్నీళ్లపై రాజకీయాలు చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్ ప్రజలకు సమాధానం చెప్పాలి**

**-బిజెపి కేంద్రం ఇస్తా అన్న రెండు కోట్ల ఉద్యోగాలు, కాంగ్రెస్ రాష్ట్రం ఇస్తా అన్న 2 లక్షల ఉద్యోగాలు ఏవి**

**- విద్యార్థుల పట్ల, నిరుద్యోగుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి దొందు దొందే**

**- మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**

**చొప్పదండి, జూలై 23 (ప్రజా జ్యోతి):** ఢిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్రం చేస్తున్న అణిచివేత దాష్టికాన్ని, లాఠీ చార్జ్ చేయటాన్ని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ తీవ్రంగా ఖండించారు. గురువారం ఆయన "ప్రజాజ్యోతి" తో మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ వంటి అత్యంత తీవ్రమైన అంశంపై దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన బాధ్యతను పూర్తిగా విస్మరించిందని,మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా ఈ సమస్యను నిజాయితీగా పరిష్కరించాలని కోరడం కంటే రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవడం దురదృష్టకరం అని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలు కష్టపడి చదివిన విద్యార్థుల ఆశలు, వారి తల్లిదండ్రుల కలలు ఒక్కసారిగా ప్రశ్నార్థకంగా మారాయి. ఇలాంటి సమయంలో విద్యార్థులకు అండగా నిలవాల్సిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ రాజకీయ లబ్ధి కోసం పోటీ పడుతున్నాయి. ఢిల్లీలో రాహుల్ గాంధీ నిరసనలు చేస్తారు, తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు ధర్నాలు చేస్తారు, మరోవైపు బీజేపీ కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తుంది. కానీ ఈ రెండు పార్టీల్లో ఒక్క పార్టీ కూడా విద్యార్థులకు న్యాయం ఎలా చేయాలి అనే అసలు ప్రశ్నకు సమాధానం చెప్పడం లేదు. ఒక్క నీట్ మాత్రమే కాదు, 152 పరీక్షల్లో అవకతవకలు జరగడానికి బాధ్యత ఎవరిది 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఎందుకు ఆటలాడుతున్నారు 17 మంది విద్యార్థుల మరణాలకు నైతిక బాధ్యత ఎవరు వహిస్తారు? కష్టపడి చదివే విద్యార్థులను పక్కనపెట్టి లీకేజీ మాఫియాను ప్రోత్సహించడం దేశ భవిష్యత్తుకు ప్రమాదమే. నీట్ పేపర్ లీకేజ్‌కు పూర్తి బాధ్యత ఎవరిది? కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పదా?లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడినప్పుడు, రాజకీయ ఆరోపణలు కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోలేదు? కాంగ్రెస్ పార్టీ నిజంగా విద్యార్థుల పక్షాన ఉంటే, రాజకీయ ధర్నాలకే పరిమితం కాకుండా ఈ వ్యవస్థలో సంస్కరణల కోసం ఏ స్పష్టమైన చర్యలను డిమాండ్ చేసింది?. పరీక్షల నిర్వహణలో పదేపదే జరుగుతున్న లోపాలకు శాశ్వత పరిష్కారం ఏమిటి? కేంద్ర ప్రభుత్వం దానికి ఏ చర్యలు తీసుకుంటోంది? .విద్యార్థులు, తల్లిదండ్రులు కోల్పోయిన నమ్మకాన్ని తిరిగి ఎలా తీసుకువస్తారు? వారికి కేంద్ర ప్రభుత్వం ఏ భరోసా ఇస్తుంది బీజేపీ అధికారంలో ఉండి పరీక్షలను సరిగ్గా నిర్వహించలేకపోయింది. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండి విద్యార్థులకు న్యాయం చేయాలనే నిజమైన పోరాటం చేయకుండా రాజకీయ ప్రదర్శనలకు పరిమితమైంది. ఒకరు వైఫల్యానికి బాధ్యులు... మరొకరు ఆ వైఫల్యాన్ని రాజకీయ పెట్టుబడిగా మార్చుకోవాలనుకుంటున్నారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటూ, ఇప్పుడు ఒకరినొకరు నిందించుకోవడం సిగ్గుచేటు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ విద్యార్థుల నమ్మకాన్ని దెబ్బతీశాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రాజకీయ డ్రామాలు ఆడుతున్నాయి తప్ప, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించే చర్యలు కనిపించడం లేదు. ఒక పార్టీ తప్పును మరొక పార్టీ కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తూ, విద్యార్థుల జీవితాలతో రాజకీయాలు చేయడం అత్యంతబాధ్యతా రాహిత్యం. నీట్ పేపర్ లీకేజ్ ఘటనపై సమగ్ర, పారదర్శక దర్యాప్తు జరిపి కుట్రలో ఉన్న వారెవరైనా కఠినంగా శిక్షించాలి. విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి. జాతీయ స్థాయి పరీక్షల నిర్వహణలో ఉన్న లోపాలను సరిదిద్ది, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలి. విద్యార్థుల కలలు రాజకీయాలకు బలికాకూడదు. వారి భవిష్యత్తు దేశ భవిష్యత్తు. అందుకే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పరస్పర విమర్శలు మానేసి, విద్యార్థులకు న్యాయం చేసే దిశగా పనిచేయాలి. బీఆర్ఎస్ పార్టీ ప్రజల గొంతుకగా, విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని చెప్పారు.

# భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం...

**- వ్యవసాయ భూమి రీ సర్వే పై అవగాహన కార్యక్రమం**

**- తహశీల్దార్ కనకయ్య**



**చిగురు మామిడి/జులై 23, ప్రజా జ్యోతి** చిగురుమామిడి మండలం లోని ఉల్లంపల్లి గ్రామం భూమి రి సర్వే యందు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక అయినట్లు తహశీల్దార్ కనకయ్య తెలిపారు. శుక్ర వారం ఉల్లంపల్లి గ్రామంలో భూమి రి సర్వే పై గ్రామ సభ నిర్వహించి అధికారులు, గ్రామ ప్రజల కు , రైతు లకు అవగాహన కల్పించనున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ఖచ్చితమైన హద్దుల నిర్ధారణ, రైతులకు మేలు చేకూర్చడం వంటివి జరగనున్నాయని,రెవెన్యూ అధికారులు కొలతలు చేసేటప్పుడు భూ యజమానులు, పక్కనే ఉన్నటువంటి రైతులు తప్పనిసరిగా ఉండాలి. సర్వే తర్వాత ఇచ్చే మ్యాపును పరిశీలించి ఏమైనా సందేహాలు ఉంటే అధికారులకు తెలపాలి. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు రైతులందరూ ఉపయోగించుకుని అధికారులకు, సహకరించాలని వారు కోరారు.

## మృతుడి కుటుంబానికి 80 వేలు. ఆర్థిక సహాయం అందజేత.



**కాల్వ శ్రీరాంపూర్ జూలై 23 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన. పిల్లలమర్రి సదానందం. ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి అఖిల గాండ్ల. తెలుకుల సంఘం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి మృతుడి కుటుంబానికి 80 వేల 162 రూపాయల నగదును అందజేశారు. మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఏజి టిఎస్ అధ్యక్షులు. వెంకటరాజం. మహిళా అధ్యక్షురాలు అన్నపూర్ణ. రాష్ట్ర అడ్వైజరి బొల్లం వీర సుందర్. వెంకటేశ్వర్లు. పిల్లలమర్రి రాములు .సంఘం రాజమౌళి. పాల్గొన్నారు.

## రామంచ లో ఇసుక వేలం

**చిగురుమామిడి/జూలై 23, ప్రజాజ్యోతి,** చిగురుమామిడి మండలంలోని రామచ గ్రామంలో ఇటీవల పోలీసులు పట్టుకొని సీజ్ చేసిన సుమారు 38ట్రాక్టర్ల ట్రిప్పుల ఇసుక డంపును గురువారం చిగురుమామిడి ఆర్ఐ రజనీకాంత్ రెడ్డి,స్థానిక సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి,సమక్షంలో గ్రామ పంచాయతీలో శుక్రవారం వేలంను నిర్వహించారు. ఈ వేలంలో 20ట్రిపుల ఇసుకను 33వేల ఒక వందకు హుస్నాబాద్ కు చెందిన ఎర్రవెల్లి విజయ్ శ్రీధర్ కైవసం చేసుకొగ, 18ట్రిప్పుల ఇసుకను అదే గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ తిరుపతి రెడ్డి 29800లకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ ఐ మాట్లాడుతూ నుండి అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.

## గుంజపడుగులో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

**- రూ. 43,540 నగదు**

**- 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**- నలుగురు వ్యక్తుల అరెస్టు**



**మంథని, జూలై 23 (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నేరాల నియంత్రణలో భాగంగా టాస్క్‌ఫోర్స్/నార్కోటిక్ బృందం చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో భాగంగా మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంజపడుగు గ్రామంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై దాడి గురువారం నిర్వహించారు. నమ్మదగిన సమాచారం మేరకు గుంజపడుగు గ్రామంలో కొందరు వ్యక్తులు నగదును పందెంగా పెట్టుకుని మూడు ముక్కల పేకాట ఆడుతున్నట్లు తెలుసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని దాడి నిర్వహించారు. ఈ దాడిలో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 52 పేకముక్కలు, రూ. 43,540 నగదు, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. అతని కోసం గాలింపు చర్యలు చేపట్టామని, త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని వెల్లడించారు. తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పట్టుబడిన నిందితులను, స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువులతో కలిసి మంథని పోలీస్ స్టేషన్ అధికారులకు అప్పగించారు.

## ఆషాడ పాడ్యమి వారాహి నవ రాత్రుల ఆఖరి రోజు దీపాయజ్ఞం





వేములవాడ,జులై,23:ప్రజాజ్యోతి. వేములవాడపట్టణ ంలోగాయత్రి,మాతగుడిలో,భాస్కర్,పంతులు,ఆధ్వర్యంలో"ఆషాడమాసపాడ్యమినుండినవమివరకు"వరాహినవరాత్రుల,దీపాయజ్ఞం భక్తుల ంహాజరైదీపాలువెలిగించిఅమ్మవారికి పూజలుచేసిభక్తిప్రపత్తుల తోపాటలుపాడుతూభజనలుచేశారు.

# పోరుమల్లలో ఉచిత కంటి వైద్య శిబిరం





**మేడిపల్లి: జూలై 23 ప్రజా జ్యోతి** జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో రేకుర్తి కంటి వైద్యశాల సహకారంతో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ అంజుమా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమెను లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. శిబిరంలో మొత్తం 68 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 22 మందికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించి కరీంనగర్‌లోని రేకుర్తి కంటి వైద్యశాలకు తరలించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండేటి గంగాధర్, కార్యదర్శి అడువల జ్యోతి, ట్రెజరర్ పోతు గణేష్, వడ్లగట్ల శంకర్, శ్రీరాముల సుదర్శన్, డాక్టర్ భాస్కర్ మాడేకర్, లయన్ చిదుర సురేష్, సర్పంచ్ గుయ్య అంజన్న, ఉపసర్పంచ్ ప్రణయ్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు ద్యావనపెల్లి అభిలాష్, ఈర్నల సంపత్ కుమార్, చిలివేరి రాజ్‌కుమార్, దొప్పటి దేవదాస్, కుందరపు జలంధర్, అనుమల్ల విలాస్, శ్రీనివాస్, రవి, బుర్ర కిరణ్ గౌడ్, డాక్టర్ మురళి, రాజా రత్నాకరరావు, భూమారెడ్డి, నారాయణ గౌడ్, అజీమ్, మహిపాల్ రెడ్డి, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం



**జగిత్యాల రూరల్, జూలై 23(ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో చిన్నారులకు ఘనంగా అక్షరాభ్యాసం చేయించి వారి విద్యాభ్యాసానికి అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో అధికారులు మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రానికి పంపాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన ప్రాథమిక విద్య, పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు మరియు ఇతర సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. చిన్నారుల శారీరక, మానసిక సమగ్ర అభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ జయప్రద, సూపర్వైజర్లు లావణ్య, మమత, గ్రామ సర్పంచ్ గంగారెడ్డి, ఉపసర్పంచ్ మాధురి, అంగన్వాడీ టీచర్ శిరీష, ఆశ వర్కర్ హేమలత, గ్రామ కారోబార్ కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొని చిన్నారులకు అక్షరాలు దిద్దించి తమ ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి మోహన్ రావుపేట సర్పంచ్ సరికెళ్ల లతికానరేష్



(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూలై 23) కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట గ్రామ సర్పంచ్ సరికెళ్ల లతికానరేష్ ఆధ్వర్యంలో మహిళ సాధికారత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని తమ హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. మహిళా సాధికారత, విద్య, వైద్య, భద్రత, ఉపాధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను గూర్చి అవగాహన కల్పించారు. అలాగే తమ సమస్యలు సలహాలు సూచనలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ నర్సారెడ్డి, వివో, వివోఏ, అంగన్వాడి మేడం, ఆశా కార్యకర్తలు, మహిళలు, గ్రామాధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జగిత్యాలలో విద్యాసంస్థల బంద్!



**జగిత్యాల టౌన్, జూలై 23 (ప్రజా జ్యోతి):**
నీట్ ప్రశ్న పత్రాల లీకేజీకి నిరసనగా శుక్రవారం జూలై 24 జగిత్యాల జిల్లా కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల బంద్‌కు కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ పిలుపునిచ్చాయి. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య, అధ్యక్షులు చెట్టే భార్గవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్‌సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు, విద్యార్థులు ఈ బంద్‌కు సంపూర్ణంగా సహకరించి విజయవంతం చేయాలని వారు కోరారు.

**శాంతియుతంగా నిరసనలు:**
దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడంపై ప్రజాస్వామ్యబద్ధంగా ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. ప్రతి విద్యాసంస్థ ఈ బంద్‌కు సంఘీభావం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. బంద్ సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అందరూ శాంతియుతంగా వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ శ్రేణులకు వారు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని అన్ని విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి సహకరించాలని కోరారు.